ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.04.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నిన్న పశ్చిమ బెంగాల్ తమిళ నాడు శాసన సభలకు జరిగిన ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది.
2. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో మన దేశంలో పౌరులు ఎటువంటి ఇబ్బందులు ఎదురకోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం చెప్పింది.
3. యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు Annalena Baerbock వచ్చే వారం మన దేశంలో కీలక పర్యటన జరుపుతారు.
4. ఐపీఎల్ క్రికెట్ లో నిన్న జరిగిన మ్యాచ్ లో చెన్నై జట్టు ముంబై ఇండియన్స్ ని 103 పరుగుల తేడాతో ఓడించింది.

--------------------------

**REV. POLL PERCENTAGE**

నిన్న జరిగిన తొలి విడత అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ 92.72 శాతం ఓటింగ్ నమోదు చేసి రికార్డు సృష్టించగా, తమిళనాడులో మునుపెన్నడూ లేని విధంగా 85.14 శాతం ఓటింగ్ నమోదైంది. పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశలో 152 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగగా, 234 మంది సభ్యుల తమిళనాడు అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ పూర్తయింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో నమోదైన ఓటింగ్ శాతం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రంలోనే "అత్యధికం" అని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. బెంగాల్‌లో భారీగా నమోదైన ఈ ఓటింగ్ శాతాన్ని "మార్పు కోసం వచ్చిన అఖండ తీర్పు"గా అభివర్ణించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఓట్ల లెక్కింపు జరిగే మే 4వ తేదీ పశ్చిమ బెంగాల్‌లోని "తృణమూల్ కాంగ్రెస్ 15 ఏళ్ల సిండికేట్ వ్యవస్థ మహా జంగిల్ రాజ్" అంతానికి

నాంది పలుకుతుందని పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 294 స్థానాల్లో మిగిలిన 142 స్థానాలకు రెండో దశ ఎన్నికలు ఏప్రిల్ 29న జరగనున్నాయి. కేరళ, అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు పుదుచ్చేరి అనే నాలుగు రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుంది. పశ్చిమ బెంగాల్‌లోనే బస చేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పోలింగ్ సమయంలో సాల్ట్ లేక్‌లోని బీజేపీ ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను సందర్శించి పార్టీ నాయకులతో పరిస్థితిని సమీక్షించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ ఎస్.ఎస్. సంధు డాక్టర్ వివేక్ జోషి రెండు రాష్ట్రాల్లోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. పోలింగ్ ముగిసిన తర్వాత నిఘా కెమెరాలు వీడియో డేటాను నిర్వహించడానికి సంబంధించి ఎన్నికల సంఘం కఠినమైన నిబంధనలను రూపొందించింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం, పోలింగ్ బూత్ కెమెరాలలో ఉపయోగించిన ఎస్‌డి (SD) కార్డులను ఓటింగ్ ముగిసిన వెంటనే తొలగించకూడదు. వాటిని కేటాయించిన డేటా కలెక్షన్ అండ్ రిసీవింగ్ సెంటర్‌లో, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలో మాత్రమే తొలగించాల్సి ఉంటుంది. పోలింగ్ సమయంలో రికార్డ్ చేసిన మొత్తం వీడియో ఫుటేజీని సురక్షితంగా క్రమపద్ధతిలో భద్రపరచాలి. కెమెరా పరికరాలను పూర్తిగా విడదీసే వరకు పోలింగ్ సిబ్బంది లేదా బూత్ లెవల్ ఆఫీసర్ (BLO) ఎవరూ పోలింగ్ స్టేషన్‌ను విడిచి వెళ్లడానికి వీలు లేదు.

**NSD**

**----------------------------**

**Samrat Choudhary**

బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఈరోజు రాష్ట్ర అసెంబ్లీలో ఒక రోజు ప్రత్యేక సమావేశాల సందర్భంగా విశ్వాస తీర్మానాన్ని కోరనున్నారు. అసెంబ్లీ సెక్రటేరియట్ జారీ చేసిన అధికారిక నోటిఫికేషన్ ప్రకారం, ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుంది, ఆ సమయంలో ముఖ్యమంత్రి విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతారు. సభా కార్యకలాపాల కోసం

సభ్యులందరూ సభకు హాజరుకావాలని అన్ని పార్టీలు తమ మంత్రులను ఎమ్మెల్యేలను ఆదేశించాయి. సామ్రాట్ చౌదరి ఏప్రిల్ 15న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, తదుపరి నిబంధనల ప్రకారం ఆయన రాష్ట్ర అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకోవాల్సి ఉంది.

**NSD**

---------------------------

**GOVT-WEST ASIA BRIEFING**

పశ్చిమ ఆసియా సంక్షోభం కారణంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో, పౌరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈరోజు తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల విలేకరుల సమావేశంలో పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా గృహ వినియోగ ఎల్‌పీజీ (LPG) సరఫరా సాధారణంగానే ఉందని, నిన్న సుమారు మరో 12 లక్షల ఇళ్లకు సిలిండర్లు సరఫరా చేశామని తెలిపారు. దాదాపు 94 శాతం డెలివరీలు 'డెలివరీ అథెంటికేషన్ కోడ్' ద్వారా పూర్తవుతున్నాయని ఆమె పేర్కొన్నారు.

**S/B - SUJATA SHARMA**

వాణిజ్య ఎల్‌పీజీ సరఫరా సుమారు 70 శాతంగా ఉందని, ఏప్రిల్ నెలలో ఇప్పటివరకు 1.40 లక్షల టన్నులకు పైగా వాణిజ్య ఎల్‌పీజీ విక్రయించబడిందని సుజాత శర్మ చెప్పారు. ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముఖేష్ మంగళ్ మాట్లాడుతూ, గత 24 గంటల్లో విదేశీ జెండాలతో ఉన్న నౌకలపై కాల్పులు జరిగినట్లు నివేదికలు అందాయని, అయితే భారతీయ నౌకలపై ఎలాంటి కాల్పులు జరగలేదని తెలిపారు. ఆ నౌకల్లో ప్రయాణిస్తున్న భారతీయ నావికులు సురక్షితంగా ఉన్నారని ఆయన హామీ ఇచ్చారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి (గల్ఫ్) అసీమ్ ఆర్. మహాజన్ మాట్లాడుతూ, పశ్చిమ ఆసియా ప్రాంతంలో మారుతున్న పరిణామాలను మంత్రిత్వ శాఖ నిశితంగా గమనిస్తోందని, అక్కడ ఉన్న భారీ భారతీయ సమాజం భద్రత సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు.

**NSD**

-----------------------------

**UNGA PRESIDENT-INDIA VISIT**

యునైటెడ్ నేషన్స్ సర్వప్రతినిధి సభ అధ్యక్షురాలు అన్నలెనా బేర్‌బాక్ వచ్చే వారం భారతదేశాన్ని సందర్శించనున్నారు. ఈ పర్యటనలో ఆమె ప్రభుత్వ అధికారులతో పలు ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొంటారు. 80వ UNGA సమావేశాల అధ్యక్షురాలు బేర్‌బాక్ వచ్చే వారం న్యూఢిల్లీ బీజింగ్‌లలో అధికారికంగా పర్యటించనున్నట్లు un ప్రతినిధి తెలిపారు. భారత, చైనా ప్రభుత్వాల ఆహ్వానం మేరకు ఆమె ఈ పర్యటనలు చేపడుతున్నట్లు కొలిన్స్ పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**JITENDRA- GREEN JOBS**

పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రిక్ మొబిలిటీ హరిత ఇంధనాల వంటి రంగాలతో భవిష్యత్తులో "గ్రీన్ ఎకానమీ"ని (హరిత ఆర్థిక వ్యవస్థ) నడిపించే ప్రధాన శక్తులుగా హరిత ఉద్యోగాలు (Green Jobs) నిలవనున్నాయని సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. జరిగిన '21వ శతాబ్దంలో పర్యావరణ సుస్థిరత: సైన్స్, సామాజిక పరిష్కారాలు' అనే శీర్షికన న్యూఢిల్లీలో అనే జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న హరిత పర్యావరణ వ్యవస్థ గురించి ప్రస్తావిస్తూ, 19 వేల కోట్ల రూపాయల కంటే ఎక్కువ వ్యయంతో చేపట్టిన 'నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్' వంటి కార్యక్రమాలు స్వచ్ఛమైన పారిశ్రామిక పరివర్తనకు పునాది వేస్తున్నాయని డాక్టర్ సింగ్ అన్నారు. ఉక్కు సిమెంట్ వంటి కీలక రంగాలలో కర్బన ఉద్గారాలను తగ్గించడానికి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు తోడ్పడుతున్నాయని, ఇది ప్రపంచ హరిత పరివర్తనలో దేశాన్ని అగ్రగామిగా నిలబెడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ హరిత మార్పు కేవలం ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా, సుస్థిరమైన తక్కువ కర్బన వృద్ధి దిశగా భారతదేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

**NSD**

-----------------------------

## PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా దేశ విదేశాల్లోని ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. ఇది ఈ నెలవారీ రేడియో కార్యక్రమం యొక్క 133వ ఎపిసోడ్. ఈ కార్యక్రమం ఆకాశవాణి    దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, అలాగే ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్ న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం చేయబడుతుంది. దీనితో పాటు ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పిఎంఓ (PMO)    సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క యూట్యూబ్ ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం కానుంది. హిందీ ప్రసారం ముగిసిన వెంటనే ఆకాశవాణి ప్రాంతీయ భాషలలో కూడా ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది.

**NSD**

-----------------------------

## IMD WEATHER

ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్    విదర్భ ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. బీహార్, కేరళ, మాహే, జార్ఖండ్    ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కూడా వడగాల్పులు ఉండవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. కోస్తా ఆంధ్రప్రదేశ్, కోస్తా కర్ణాటక, గంగానది పరివాహక పశ్చిమ బెంగాల్, ఒడిశా, గుజరాత్, కొంకణ్, గోవా, తమిళనాడు, పుదుచ్చేరి    కరైకల్ ప్రాంతాల్లో ఉక్కపోతతో కూడిన వేడి వాతావరణం నెలకొంటుంది.

**NSD**

-----------------------------

## IPL

ఐపీఎల్ క్రికెట్‌లో గత రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ 103 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈరోజు రాత్రి 7.30 గంటలకు బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.

**NSD**

-----------------------------

**SHUKLA MP-I 24.04.2026**

**REV. POLL PERCENTAGE**

West Bengal registered a record voter turnout of 92.72 per cent in the first phase of assembly polls yesterday, while Tamil Nadu recorded unprecedented voting of 85.14 per cent. In the first phase, 152 constituencies in West Bengal went to polls, while voting for the 234-member Tamil Nadu assembly was held in one go. Chief Election Commissioner Gyanesh Kumar said the voter turnout in the first phase of the West Bengal assembly polls was the state's "highest-ever percentage since Independence".

Terming the massive voter turnout in Bengal "an overwhelming mandate for change," Prime Minister Narendra Modi said that May 4, when votes will be counted, would mark the "expiry" of the "TMC's 15-year-old syndicate system and maha jungle raj" in West Bengal.

The second phase for the remaining 142 of 294 seats in West Bengal will be held on April 29. The counting for all four states and one Union Territory-Kerala, Assam, West Bengal, Tamil Nadu and Puducherry-will be on May 4.

Union Home Minister Amit Shah, who is camping in West Bengal, visited the BJP's election control room at Salt Lake during polling hours and reviewed the situation with party leaders.

Chief Election Commissioner Gyanesh Kumar, Election Commissioners Dr. S.S. Sandhu and Dr. Vivek Joshi kept a close watch on the polling through live webcasting which was ensured in all the Polling Stations in both the states.

**PTI/CB/ANUPAM/RISHU/0605**

**TAPAN EP-I**

**23-04-2026**

**GOVT-WEST ASIA BRIEFING**

Government today said that it is committed to ensuring that citizens do not face any inconvenience amid the evolving situation due to the West Asia crisis. Addressing an inter-ministerial briefing in New Delhi, Secretary in the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said that Domestic LPG supply remains normal across the country, and yesterday

cylinders were delivered to around 12 lakh more households. She noted that nearly 94 percent of deliveries are being completed using the Delivery Authentication Code (DAC). Ms Sharma underlined that commercial LPG supply stands at around 70 percent and in April so far, more than 1.40 lakh tonnes of commercial LPG have been sold. She added that as of yesterday approximately over 8 thousand 4 hundred tonnes of commercial LPG were sold. The secretary further mentioned that around 1.27 lakh 5-kg cylinders have been sold through the camps, organized by oil marketing companies. She said that from the first of this month, more than 17 lakh 5-kg cylinders have been sold, with around 86 thousand sold just yesterday.

**S/B- SUJATA SHARMA**

Additional Secretary in the Ministry of Ports, Shipping and Waterways, Mukesh Mangal informed that in the past 24 hours incidents of firing were reported on foreign flagged vessels and said that no Indian vessel came under firing. He assured that the Indian seafarers who were travelling in those vessels are safe. He added that the DigiShipping control room has handled over 7 thousand 4 hundred calls and nearly 15 thousand emails since its activation, including 161 calls and 320 emails in the past 24 hours.

**S/B- MUKESH MANGAL**

Additional Secretary (Gulf) in the Ministry of External Affairs, Assem R. Mahajan, said the Ministry continues to closely monitor developments in the West Asia region, with a focus on ensuring the safety, security, and welfare of the large Indian community there. Mr Mahajan added that the Ministry’s dedicated control room remains operational and is working in coordination with Indian missions to provide timely assistance and address queries. He said the Ministry is in constant touch with state governments and Union Territories for information sharing. He said Indian missions are actively engaging with the Indian community and are regularly interacting with associations, organisations, professional groups, and Indian companies in the region. He further added that the safety of Indian seafarers in the region is of high priority to the government. Mr Mahajan informed that around 12 lakh 12 thousand passengers have travelled from the region to India since February 28.

**S/B- ASSEM R MAHAJAN**

**PRIYA/1551HRS**

**SHUKLA MP-I 24.04.2026**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday. It will be the 133rd episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**CB/ANUPAM/0516**

**SHUKLA MP-I 24.04.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heatwave conditions over Delhi, Punjab , Haryana, Chandigarh, Rajasthan, Madhya Pradesh, Uttar Pradesh and Vidarbha. The Met Department also predicted heatwave conditions over Bihar, Kerala, Mahe, Jharkhand and Chhattisgarh. According to IMD, hot and humid weather is expected over Coastal Andhra Pradesh, Coastal Karnataka, Gangetic West Bengal, Odisha, Gujarat, Konkan, Goa, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal. Meanwhile, thunderstorms accompanied by lightning and gusty winds are likely to prevail over Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Sub Himalayan West Bengal and Sikkim. Similar conditions are expected over Andhra Pradesh, Assam and Meghalaya.

**BHANU/0635**

**TAPAN EP-I 23.04.2026**

**JITENDRA- GREEN JOBS**

Science and Technology Minister Dr Jitendra Singh has said that Green Jobs and Green Entrepreneurship are set to become the defining drivers of the Green Economy of the future, with sectors such as renewable energy, electric mobility and green fuels. He said this while addressing the

valedictory session of the National Conference on Environmental Sustainability in the 21st Century: Science, Society and Solutions in New Delhi today. Referring to India's growing green ecosystem, Dr Singh said that initiatives such as the National Green Hydrogen Mission, backed by an outlay of over 19 thousand crore rupees, are laying the foundation for clean industrial transformation. He noted that emerging technologies are enabling decarbonisation in key sectors like steel and cement, positioning the country at the forefront of global green transition. The Minister asserted that green transition will not only generate jobs but also accelerate India's shift towards sustainable and low-carbon growth. Highlighting the emergence of new employment avenues, Dr Singh emphasized that the coming years will witness expansion of green jobs across solar manufacturing, battery production, grid management and biofuels.

**SHIVANG/ANUPAM/2055 HRS**

**SHUKLA MP-II 24.04.2026**

**UNGA PRESIDENT-INDIA VISIT**

President of the UN General Assembly (UNGA) Annalena Baerbock will visit India next week and hold several bilateral meetings with government officials. Her spokesperson La Neice Collins said that President of the 80th session of the UNGA, Baerbock will undertake official travel to New Delhi and Beijing next week. Collins said Baerbock is travelling at the invitation of the governments of India and China.

During her visit to India, Baerbock will hold multiple bilateral meetings with various government officials and also meet the UN country team in India led by UN Resident Coordinator Stefan Priesner. This will be Baerbock's first visit to India in her capacity as President of the UNGA. She had previously travelled to the country when she served as Germany's foreign minister. In February, UN Secretary-General Antonio Guterres visited India to attend the AI Impact Summit in New Delhi.

She will then travel to China, where she will hold bilateral meetings with government officials and meet the UN country team led by Resident Coordinator Stephen Jackson.

**BIMAL/PTI/0637**

**SHUKLA MP-II 24.04.2026**

**IPL**

In IPL Cricket, Chennai Super Kings defeated Mumbai Indians by 103 runs at Wankhede Stadium in Mumbai last night. Chasing 208 runs for victory, Mumbai Indians were all out for just 104 in 19 overs. Earlier, put into bat, Chennai Super Kings piled up a mammoth total of 207 runs for 6 in stipulated 20 overs. For Chennai Super Kings, Sanju Samson contributed dazzling unbeaten 101 runs off 54 balls, while Akeal Hosein picked up 4 wickets by giving away just 17 runs. Tilak Varma scored 37 off 29 while AM Ghazanfar and Ashwani Kumar picked up 2 wickets each for Mumbai Indians.

Sanju Samson was adjudged player of the match.

Today, Royal Challengers Bengaluru will take on Gujarat Titans at M Chinnaswamy Stadium in Bengaluru at 7.30 PM.

**BIMAL/CB/NET/0415**

**Samrat Choudhary**

Bihar Chief Minister Samrat Choudhary will seek a vote of confidence in the state assembly today, during a special one-day session. According to an official notification issued by the Assembly Secretariat, the session will commence at 11 am, during which the Chief Minister will move the confidence motion.

All ministers and legislators have been asked by their respective parties to remain present in the House for the proceedings. Samrat Choudhary took an oath as chief minister on April 15, following which he had to seek a vote of confidence in the state assembly.